
ప్రజాశక్తి
సోమవారం 13 మే 2024
8 పేజీలు





తిరుపతి చిత్తూరు

ఓటర్ మహాశయా..!

నేడే పోలింగ్..!





- ఎన్నికలకు సర్వం సిద్ధం
- పోలింగ్ కేంద్రాల్లో 144 సెక్షన్
- సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సార్వత్రిక, సాధారణ ఎన్నికలు నాలుగో విడత జరగనున్నాయి. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్, సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగనుందని చిత్తూరు, తిరుపతి జిల్లాల ఎన్నికల అధికారులు షన్మోహన్, ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. గంటగంటకూ పోలింగ్ శాతాన్ని ప్రకటించనున్నారు. ఓటర్లు నిర్భయంగా ఓటేసేందుకు ఎన్నికల కమిషన్ సర్వం సిద్ధం చేసింది. ఈవిఎంలు మధ్యాహ్నం కల్లా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంది. ఉమ్మడి జిల్లాలో పుంగనూరు, పలమనేరు, చిత్తూరు, చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ నిర్వహించనున్నారు. దొంగోట్లు వేస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు.

చిత్తూరు జిల్లాలో..

అసెంబ్లీ స్థానాలు	:7 (96 మంది పోటీలో)
పార్లమెంట్ స్థానాలు	:1 (19మంది పోటీలో)
పోలింగ్ కేంద్రాలు	: 1771
ఎన్నికల సిబ్బంది	: 12,310
పోలింగ్ ఆఫీసర్లు	: 1840మంది
ఎపిఒలు	:1979
ఒపిఒలు	: 7,922
మైక్రో అబ్జర్వర్లు	: 569
సెక్టోరియల్ ఆఫీసర్లు	: 217
భద్రతా సిబ్బంది	: 2,936
మొత్తం ఓటర్లు	: 15,63,911
పురుషులు	: 7,70,154
స్త్రీలు	: 7,93,682

తిరుపతి జిల్లాలో...

అసెంబ్లీ స్థానాలు	:7 (133 మంది పోటీలో)
పార్లమెంట్ స్థానాలు	:1 (23మంది పోటీలో)
పోలింగ్ కేంద్రాలు	: 2,140
ఎన్నికల సిబ్బంది	: 14,769
పోలింగ్ ఆఫీసర్లు	: 2,230
ఎపిఒలు	: 2,444
ఇతర పోలింగ్ సిబ్బంది	: 9,895
భద్రతా సిబ్బంది	: 3,700
మైక్రో అబ్జర్వర్లు	: 1056
మొత్తం ఓటర్లు	: 18,63,980
పురుషులు	: 8,83,330
స్త్రీలు	: 9,29,446
తొలిసారి ఓటర్లు	: 41,933



సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ప్రవీణ్‌కుమార్, జిల్లా ఎన్నికల అధికారి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తిరుపతి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్‌కాస్టింగ్ వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, సాంకేతిక కారణాలతో ఈవిఎంలు పనిచేయకపోతే వెంటనే సరిజేసేలా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నాం. గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఆరుగురు సిబ్బంది ఉంటారన్నారురర. గూడూరు ఆర్ఒ కిరణ్‌కుమార్ ఎన్నికల ప్రక్రియలో తీసుకున్న చర్యలను వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.



మృతుడు పి.చిన్నయ్య

ఒంటరి ఏనుగు దాడిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తవణంపల్లి (చిత్తూరు జిల్లా) ఒంటరి ఏనుగు దాడిలో వ్యక్తి మృతి చెందిన ఘటన చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లె మండలం వెంగంపల్లె ఎస్‌టి కాలనీలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన పి.చిన్నయ్య (50) ఆదివారం ఉదయం 8 గంటలకు కాలనీకి సమీపంలోని మామిడి తోటలో బహిర్భూమికి వెళ్లాడు. ఏనుగును చూసిన కుక్కలు మొరిగాయి. దీంతో చిన్నయ్య అటుగా వెళ్లగా.. ఆయనను ఏనుగు వెంబడించి చంపేసింది. స్థానికులు స్థానిక అటవీ శాఖ, పోలీసు అధికారులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అటవీ శాఖ అధికారులు మతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియో కింద పదివేల రూపాయలు అందజేశారు.

టీటీడీ జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి..

15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలల్లో 2024 – 25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. మే 15 నుండి 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్ లైన్‌లో దరఖాస్తు ఆంగ్ల భాషలో మాత్రమే ఉంది. విద్యార్థుల సౌకర్యార్థం యూజర్ మాన్యువల్, ఆయా కళాశాలల ప్రాస్పెక్టస్ ను తెలుగు, ఆంగ్ల భాషల్లో అందుబాటులో ఉంచారు.



బెంబేలెత్తిస్తున్న గ్రామ సింహాలు..

పెరుగుతున్న కుక్కకాటు బాధితులు

ప్రజాశక్తి - ఓజిలి

గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట మత్య సింహాలుగా మారుతున్నాయి. ఏడాదికి సగటున వెయ్యికి పైగా కుక్కకాటు బాధితుల కేసులు పెరుగుతున్నాయి. గుంపులుగుంపులుగా స్వయం విహారం చేస్తున్న వీధి కుక్కలు చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మండలంలోని 26 పంచాయతీల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రతి వీధికి సుమారుగా ఐదు నుంచి ఆరుకు తక్కువ లేకుండా గ్రామ సింహాలు సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గ్రామ సింహాలను నియంత్రించడంలో పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. గ్రామ సింహాలపై నియంత్రణ లేకపోవడంతో వాటి సంతానం గణనీయంగా పెరుగుతూ పోతుందని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రధాన రహదారులపై గుంపులు గుంపులుగా సంచరిస్తున్న శునకాలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులతో పాటు పరిసరాలలో ఉన్న ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని నాలుగు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గత మూడు నెలల వ్యవధిలో సుమారు 250 మంది కుక్కకాటుకు బలి అయ్యారు. పరిస్థితి ఇంతలా ఉన్నా నియంత్రణ చర్యలపై అధికారులు దష్టి సారించకపోవడాన్ని స్థానిక గ్రామాల్లో ఉన్న ప్రజలు తప్పుపడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులకు వెళ్ళే వారు , ఇతరత్రా అవసరాల కోసం ఇళ్ల నుండి బయటకొచ్చే సమయాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని వాపోతున్నారు. మహిళలు , విద్యార్థులు, చిన్నారులు ఒంటరిగా సంచరించేందుకు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రి వేళల్లో కుక్కల అరుపులకు ప్రశాంతంగా నిద్రపోలేని పరిస్థితిలు నెలకొన్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అధికారులు, పాలకులు సత్వర చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల సిబ్బందికి వేతనం ఖరారు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, అధికారులకు ఎన్నికల సంఘం వేతనాలు ఖరారు చేసింది. శిక్షణలతో పాటు పోలింగ్ రెండు రోజులు కలిపి వేతనం అందిస్తారు. అలాగే భోజనం ఖర్చులను అదనంగా ఇస్తున్నారు. ఓట్ల లెక్కింపులో పాల్గొనే వారికి అదనం. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మూడు రోజుల శిక్షణతో పాటు రెండు రోజుల పోలింగ్ దినాలు కలిపి మొత్తం ఐదు రోజులకు గాను రోజుకు రూ.600 చొప్పున ఒక్కొక్కరికి రూ.3 వేలు చెల్లిస్తారు.

అదనపు పోలింగ్ అధికారికి రెండు రోజుల శిక్షణతో పాటు రెండు రోజుల పోలింగ్ దినాలు కలిపి నాలుగు రోజులకు గాను రోజుకు రూ.400 చొప్పున రూ.1600 చెల్లిస్తారు. సూక్ష్మ పరిశీలకుడికి (మైక్రో ఆబ్జర్వర్) రూ.2 వేలు, ఓటరు ఫెసిలిటీస్ సెంటర్ ఇన్‌ఛార్జికి రెండు రోజులకు గాను రూ.600 చెల్లించారు.

ఎన్నికల ప్రక్రియ జరిగే ఈ నెల 12, 13 తేదీల్లో పోలింగ్ స్టేషన్‌లో ఒక్కొకరికి రెండు రోజులకుగాను అల్పాహారం, భోజనానికి రూ.250, తాగునీటికి రూ.20 చొప్పున చెల్లిస్తారు. అలాగే ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో ఎన్నికల ఏర్పాట్ల కోసం పది మంది సిబ్బందికి రూ.4 వేలు నిధులను కేటాయించారు.

టిడిపి నాయకుడు గాడి తిలక్ కారుకు నిప్పు

ప్రజాశక్తి - నాయుడుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెంకు చెందిన టీడీపీ నాయకులు గాడి తిలక్ బాబు కారుకు శనివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. దీంతో కారు లోపల భాగం మొత్తం పూర్తిగా దగ్ధమయ్యింది. అర్ధరాత్రి సమయం కావడంతో కారు తగలబడ్డ విషయాన్ని వెంటనే గుర్తించలేకపోయారు. మంటలు పెద్దవవడంతో అదుపు చేసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ఈ సంఘటనపై తిలక్ బాబు నాయుడుపేట పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఈయన గతంలో నాయుడుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా వైసీపీ అభ్యర్థి నారాయణరెడ్డికి గట్టి పోటీ ఇచ్చాడు. నాయుడుపేటలో ఉన్న 25 వార్డుల్లో ఎన్నికలు జరిగిన రెండు వార్డులలో జువ్వలపాలెం ఒకటి. ఆ ఎన్నికల్లో వైసీపీ కౌన్సిలర్స్ పై పోటీ అభ్యర్థులను వైసీపీ నాయకులు నయానో భయానో వారి నామినేషన్ విత్ డ్రా చేస్తున్న సమయంలో ఏ పార్టీ అండ లేకపోయినా తాను విత్‌డ్రా చేయనని వైసిపి నాయకులను ఎదిరించి పోటీకి నిలబడ్డారు. అతని పట్టుదల చూసి తాజాగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా ప్రకటించింది. ఒక ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి అయి ఉండి అగ్రకుల నాయకుడిరి గట్టి పోటీ ఇచ్చి



అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివద్ధికి పాటుపడ్డాడు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా శరత్ బాబును తొలుత ప్రకటించి, చివరి నిమిషంలో అభ్యర్థిని మార్చడంతో మనస్తాపం చెంది ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ తరుణంలో గుర్తు తెలియని వ్యక్తులు తిలక్ కారును తగలబెట్టడంతో నాయుడుపేట పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. చుట్టుపక్కల వారు ఇది వైసీపీ నాయకులు చేసిన పనై ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నాయుడుపేట సీఐ శ్రీనివాసరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాగ్రత్తగా ఓటు వేయండి

- ఎవరూ తన మొబైల్‌ను పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లొద్దు. మొబైల్ ఫోన్లపై కఠినమైన నిషేధం ఉంది. ఎవరైనా తీసుకెళితే కుటుంబంలో ఒకరు మొబైల్ ఫోన్ చూసుకుంటూ బయటే ఉండాల్సి ఉంటుంది.
- ఓటు వేసేటప్పుడు దయచేసి స్లిప్ కనిపించే వరకు (7 సెకన్లు) బటన్‌ను నొక్కి ఉంచండి. ఒక బీప్ సౌండ్ ధ్వనిస్తుంది. స్లిప్ బయటకు వచ్చే వరకూ బటన్ నుంచి వేలిని తీయకూడదు.
- ఎన్నికల్లో ఓటు వేసేందుకు పోలింగ్‌కేంద్రానికి వచ్చిన సమయంలో ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డులను చూపించాలి. ఓటరు గుర్తింపు కార్డు లేకపోతే ప్రత్యామ్నాయంగా ఫొటో గుర్తింపు కార్డు చూపించాలి. 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి పోలింగ్ కేంద్రాల్లో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలి.

తాయిలాల పంపిణీ..ఆపై ప్రమాణం..!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తాయిలాల పంపిణీ యథేచ్ఛగా కొనసాగుతోంది. డబ్బులిచ్చినా ఓటర్లు ఓటు వేస్తారో లేదోననే అపనమ్మకంతో తిరుపతిలో వైసిపి అభ్యర్థి అనుచరులు, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ కేతం జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవునిపై ప్రమాణం చేయిస్తున్నారు. 'ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తాం.. మా కుటుంబ సభ్యులతోనూ వేయిస్తాం' అని కొర్లగుంట ఆంజనేయస్వామి గుడి దగ్గర కర్పూరం వెలిగించి ఓటర్లతో బలవంతంగా ప్రమాణం చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న జనసేన, టిడిపి



అభ్యర్థులు బలవంతంగా ఓటర్లకు మందు, డబ్బులు పంచడమే గాకుండా, ఓటు వేయాలని ప్రమాణం చేయించడాన్ని తప్పుబడుతూ ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు కేతం జయచంద్రారెడ్డిపై కేసు నమోదు చేశారు. అలాగే పద్మావతిపురం, పద్మావతి యూనివర్సిటీలోని మరో బూత్ వద్ద ఓటర్ల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బెలూన్లు, పందిళ్లు వైసిపి రంగులు ఉన్నాయని, వెంటనే తొలగించాలని తిరుపతి టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్ ఫిర్యాదు చేశారు. కేతంపై కేసు నమోదయ్యింది.

కలం కార్మికులను బెదిరించడం దారుణం : వామపక్షాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

క వ ం ా య ని స ్ట భావజాలంతో ఎదిగాను, ధర్మో రక్షితి రక్షిత్త అంటూ నిత్యం సూక్తులు వల్లించే భూమన కరుణాకర్‌రెడ్డి అత్యున్నత స్థానంలో ఉండి ఎన్నికల ప్రచార ఘట్టం ముగింపులో పాత్రికేయులపై విరుచుకుపడటాన్ని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి.మురళి విమర్శించారు. మళ్లీ తమే అధికారంలోకి వస్తామని, అంతు చూస్తాం అని బహిరంగసభలో హెచ్చరికలు జారీ చేయడం చూస్తుంటే తిరుపతిని ఎటువంటి వాతావరణంలోకి నెట్టివేస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఆధారాలు లేని ప్రకటనలు చేయడం, బెదిరించడం మంచిది కాదన్నారు. పత్రిక యజమానులతో పోరాడలేని కరుణాకర్‌రెడ్డి, పత్రికలో పనిచేస్తున్న కలం కార్మికులపై



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

విరుచుకుపడటంతోనే అతని వ్యక్తిత్వం బయట పడిందన్నారు. తక్షణం ఈ వ్యాఖ్యలను కరుణాకర్‌రెడ్డి ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. మీడియాకు తగిన రక్షణ కల్పించాలని కోరారు.



బోగస్ ఓట్లకు ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు

అదితిసింగ్, తిరుపతి రిటర్నింగ్ అధికారి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పోలింగ్ సమయంలో ఎవరైనా బోగస్ ఓట్లకు ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ఎన్నికల కేంద్రాల్లో అవాంఛనీయ సంఘటనలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని తిరుపతి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితిసింగ్ తెలిపారు. తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ సామాన్య పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం పరిశీలించారు. ఉదయం 5.30కు మాక్‌పోలింగ్ ఉంటుందని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు 5.30కల్లా రావాలని కోరారు. తరువాత మాక్‌పోల్ ఉంటుందన్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుందని చెప్పారు. సాయంత్రం 6 గంటలకు వరకూ పోలింగ్ కొనసాగుతంది. తిరుపతి నియోజకవర్గంలో 3,02,503మంది ఓటర్లు ఉన్నారు. 274 పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు.



అమరనాథ్‌రెడ్డి



అంజూయాదవ్



జగన్‌మోహన్‌రెడ్డి

నలుగురు సిఐలు, ఒక ఎస్ఐపై ఈసీ వేటు

అధికార పార్టీకి సహకరించారని ఫిర్యాదు

ప్రజాశక్తి-తిరుపతి బ్యూరో

పోలింగ్‌కు ముందురోజు ఉన్నఫలంగా తిరుపతి నియోజకవర్గంలోని ఐదుగురు పోలీస్ అధికారులపై ఈసీ వేటు వేసింది. వీరిని ఎన్నికలకు దూరంగా ఉంచాలని, ఆదివారం సాయంత్రంలోపు అనంతపురంలోని డిఐజి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వీరంతా వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎలైన భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బియ్యపు మధుసూదన్‌రెడ్డి అనుచరగణమని టిడిపి ఫిర్యాదులో పేర్కొంది. తిరుమల సిఐ జగన్మోహన్‌రెడ్డి టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి సన్నిహితంగా ఉంటారని, విధుల్లో ఉంటే వైసిపికి సహకరిస్తారని టిడిపి ఫిర్యాదు చేసింది. అలాగే శ్రీకాళహస్తి అంజుయాదవ్ సిట్టింగ్ ఎంఎల్‌ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి అనుచరురాలిగా గతంలోనూ పేరుంది. గాజులమండ్యం సిఐగా పనిచేస్తున్న అమరనాథ్‌రెడ్డి, తిరుపతి సిటి సిఐ శ్రీనివాసులు సిట్టింగ్ ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి సన్నిహితులుగా టిడిపి పేర్కొంది. అలిపిరి ఎస్ఐ వినోద్‌పైనా ఇవే కారణాలతో బదిలీ వేటు పడింది.

స్విమ్స్‌లో ఘనంగా నర్సుల దినోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని స్విమ్స్ ఆస్పత్రిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక డైరెక్టర్ ఛాంబర్ ఎదుట జరిగిన కార్యక్రమానికి డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నర్సుల ఆదర్శమూర్తి ఫ్లోరెన్స్ నైటెంగిల్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి చాలా సేవా భావంతో కూడుకున్నది అన్నారు. రోగిని అహర్నిశలు కంటికి రెప్పలా కాపాడుకునే నర్సుల సేవలు అమోఘమన్నారు. నైటింగేల్‌ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, గ్రేడ్ వన్ నర్సింగ్ సూపర్డెంట్ ఇంద్రాణి, స్విమ్స్ నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు సునీత, హెడ్ నర్సులు కళావతి, అరుణ కుమారి పాల్గొన్నారు.

సత్యవేడులో 279 పోలింగ్ కేంద్రాలు

- పోలింగ్ కేంద్రాల్లో వసతుల లేమి - ప్రశాంతతే కీలకం
- మహిళా ఓటర్లు అధికం

ప్రజాశక్తి - సత్యవేడు: సోమవారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభం కానుంది. సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో 279 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించి ఎన్నికల సామగ్రిని, ఈవిఎం మిషన్లను, సిబ్బందిని పోలింగ్ కేంద్రాల వద్దకు చేర్చారు. ఈ వ్యవహారం పూర్తిగా సత్యవేడు బాలికల గురుకుల పాఠశాల నుంచి నిర్వహించారు. ప్రత్యేక బస్సుల ద్వారా సిబ్బందిని, ఎన్నికల సామగ్రిని ఆయా కేంద్రాలకు చేర్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

కేంద్రాల్లో వసతుల లేమి

ఎన్నికల నిర్వహణకు సిబ్బంది ఆయా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. వచ్చిన వారికి మంచి వసతులు కల్పించడానికి ఆయా గ్రామస్తులు సహకరించాల్సిన అవసరం ఎంతైనా వుంది. కొన్నిచోట్ల మరుగుదొడ్ల వసతి, ఫర్నీచర్ల సమస్య నెలకొంది. ఈ విషయాలపై ఆ గ్రామ పెద్దలు, క్షేత్రస్థాయి అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం వుంది.

ప్రశాంతతే కీలకం

సత్యవేడు నియోజకవర్గంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎన్నికల అధికారి నరసింహులు కోరారు. పోలింగ్ కేంద్రాల వద్దకు ఎవరు పడితే వారు లోపలికి వెళ్లడం, అక్కడ నుంచి బయటకు రావడం వంటి చర్యలకు పాల్పడితే పోలీస్ శాఖ తీవ్రమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ప్రతి పోలీస్ స్టేషన్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని, మన ఓటు హక్కు స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని వారు సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదనే ఏకైక నినాదంతో స్పందించాలని నరసింహులు కోరారు. పోలింగ్ నిర్వహించే అధికారులు నిబంధనలు అమలు చేయాలని, ఎలాంటి విమర్శలు లేకుండా ఆయా గ్రామాల్లో ఎన్నికలు పూర్తి చేయాలని ఆయన కోరారు.

మహిళా ఓటర్లు అధికం



పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

సత్యవేడు నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. మొత్తం ఓటర్లు 2,15,385 మంది ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు 1,10,997 మంది, పురుషులు1,04,377 మంది ఉన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే 9491077049 కు ఫోన్ చేసి వివరాలు పొందవచ్చునని అధికారులు తెలిపారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అసిస్టెంట్ ఇంజనీరు పుణ్యకోటి

విద్యుత్ అంతరాయం ఏర్పడితే ఫోను చేయండి

అసిస్టెంట్ ఇంజనీర్ పుణ్యకోటి

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:

మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద తిరుపతి రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాసిరెడ్డి అత్యవసర సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేశామని తిరుపతి రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాసిరెడ్డి తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఏ కేంద్రంలో అయినా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే దాన్ని పరిశీలించాలని ఆయన తెలిపారు. ఆ పరిధిలోని విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్రాల వద్ద సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఫోన్ నెంబర్ తిరుపతి రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాసిరెడ్డి 9440811755, ఎఇ బిఎన్ కండ్రిగ పుణ్యకోటి 94408117 95, కాల్ సెంటర్ 1912 లేదా 944 0817414.

ఉప సర్పంచ్ అశోక్ రెడ్డికి పితృవియోగం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వసంతు అశోక్ కుమార్ రెడ్డికి పితృవియోగం కలిగింది. అశోక్ కుమార్ రెడ్డి తండ్రి వసంతు రామాంజుల రెడ్డి శనివారం రాత్రి గుండె నొప్పితో మృతి చెందారు. ఈ సమాచారం అందిన చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి రామాంజుల రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, స్థానిక పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, పార్టీలకు అతీతంగా రామాంజుల రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

నేడు 'జూ'కి సెలవు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం పోలింగ్ నిర్వహిస్తుండడంతో తిరుపతి శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శన శాలకు సెలవు ప్రకటించినట్లు జూ క్యూరేటర్ సెల్వం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత మంగళవారం యధావిధిగా జూ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

ఇంజనీరింగ్ లో పక్కిరయ్యకు డాక్టరేట్



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విభాగంలోని ఈసీఈ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి చాకలి పక్కిరయ్యకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం దామ్లా నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ లోని ఈసీఈ విభాగానికి చెందిన ఆచార్య ఆర్ వి ఎస్ సత్య నారాయణ మార్గదర్శకత్వంలో 'డిజైన్ అండ్ ఎఫ్‌బిజిఎ రియలైజేషన్ ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెంట్ మాడ్యులర్ అర్థమెటిక్ ఆర్కిటెక్చర్స్' అనే అంశంపై సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇందుకు ఆయనకు డాక్టరేట్‌ని ప్రదానం చేసినట్లు తెలిపారు. చాకలి పక్కిరయ్యకు పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్‌లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు. చాకలి పక్కిరయ్యకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం

- డ్రైనేజీలు లేక రహదారిపైనే మురుగునీరు
- అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాల్టీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలు సక్రమంగా లేక పోవడంతో మురుగునీరు రహదారిపైనే ప్రవహిస్తోంది. ఈ కారణంగా అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం వుందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు చూసినా చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక పురపాలక సంఘంలో 14 వ వార్డు జెండా మాను వీధి ఎక్స్‌టెన్షన్‌లో డ్రైనేజీలు లేక రోడ్డుపైనే మురుగు నీరు ప్రవహిస్తోంది. దోమలు విపరీతంగా పెరగడం వల్ల ప్రజలకు అంటు వ్యాధులు చికెన్ గున్యా, టైఫాయిడ్, మలేరియా, బోదకాలు వంటివి ప్రబలే ప్రమాదం వుంది. చాలా మంది హాస్పిటల్ పాలవుతున్నారు. గతంలో పలుసార్లు అధికారులకు దీనిపై ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. గట్టిగా నిలదీస్తే నిధులు లేదని, ప్రభుత్వం నుంచి మంజూరైన తర్వాత డ్రైనేజీ నిర్మాణం చేస్తామని అధికారులు కుంటి సాగు చెబుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీల నిర్మాణానికి తగు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో వార్డు ప్రజలు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.



రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగునీరు

గ్రామీణ ప్రాంతాలకు ఎన్నికల సిబ్బంది

ప్రజాశక్తి - వెంకటగిరి రూరల్: తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో సోమవారం నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నుండి ఎన్నికల సిబ్బంది ఆదివారం వెంకటగిరి మండలంలోని అన్ని గ్రామాల పోలింగ్ బూత్‌లకు చేరు కున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగ కుండా కట్టుదిట్టమైన చర్యల మధ్య ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికలకు ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికార యంత్రాంగం తమ సిబ్బంది ద్వారా ఓటరు స్లిప్పులను పంపిణీ చేసింది. 18 సంవత్సరాలు నిండిన పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో సోమవారం నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి ఎన్నికల సిబ్బంది సత్యవేడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పోలింగ్ బూత్‌లకు సిబ్బంది ఆదివారం చేరుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన చర్యల మధ్య ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికార యంత్రాంగం తమ సిబ్బంది ద్వారా ఓటరు స్లిప్పులను ఇప్పటికే పంపిణీ చేసింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కు ద్వారా మంచి నాయకులను ఎన్నుకునే అవకాశం లభించింది. ప్రతి పోలింగ్ బూత్‌లో ముందే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

కంపోస్ట్ యార్డ్ పర్యవేక్షణ కరువు

- కొరవడిన పర్యావరణ పరిరక్షణ
- వెంకటగిరి మున్సిపల్ వాసుల ఆందోళన

పజాశక్తి - వెంకటగిరి:

వెంకటగిరి మున్సిపాల్టీలో కంపోస్ట్ యార్డు పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఫలితంగా పారిశుధ్యం సరిగా లేక పర్యావరణ పరిరక్షణ లోపించే ప్రమాదం ఏర్పడింది. దీంతో మున్సిపాల్టీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కంపోస్ట్ యార్డ్ పర్యవేక్షణ లోపం

వెంకటగిరి మున్సిపాల్టీ శానిటరి ఇన్‌స్పెక్టర్ ఏది చెప్పినా ఏమి ఎదురు చెప్పకుండా ఆమోదముద్ర వేస్తున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గైడ్‌లైన్స్ ప్రకారం కంపోస్ట్ యార్డు అభివృద్ధిలో భాగంగా ట్రాక్టర్లు, లారీలు కంపోస్ట్ యార్డుకి వస్తున్నాయా లేదా? ఏ వెహికల్ ఎన్ని ట్రిప్పులు యార్డుకి వచ్చాయి? అనే పర్యవేక్షణ కోసం గత కమిషనర్ కంపోస్ట్ యార్డుకి ఒక మేస్త్రీని ఏర్పాటు చేశారు. ఆ మేస్త్రి ని శానిటరీ ఇన్‌స్పెక్టర్ గతంలో కులం పేరుతో దుర్భాషలాడడంతో ఆ మేస్త్రి ఇన్‌స్పెక్టర్ పై కేసు పెట్టాడు. దీంతో ఆ మేస్త్రిపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కంపోస్ట్ యార్డ్‌కి మేస్త్రి అవసరం లేదని అతడిని నిలుపుదల చేయించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గైడ్‌లైన్స్ ప్రకారం కంపోస్ట్ యార్డ్‌ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉంది. ఆవులు, ఇతర జంతువులు ప్రవేశించి ఎలాంటి కాగితాలు లేకుండా అవి తిని చనిపోకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్‌పై వుంది. కంపోస్ట్ యార్డుకి చెత్త ట్రాక్టర్లు, లారీలు ఎన్ని ట్రిప్పులు ఏ వెహికల్ తోలుతోంది? చెత్త కంపోస్ట్ యార్డ్‌కి చేరుతోందా లేదా ఇవన్నీ పర్యవేక్షించాలంటే కంపోస్ట్ యార్డ్ లో కచ్చితంగా మేస్త్రీ అవసరం ఉంది. కంపోస్ట్ యార్డ్ డెవలప్‌మెంటులో భాగంగా అక్కడ మేస్త్రి లేకపోతే ఈ పనులన్నీ ఎవరు చేస్తారో కమిషనర్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

కొరవడిన పర్యావరణ పరిరక్షణ

కంపోస్టు యార్డులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు, చెత్త ట్రాక్టర్లు అన్ని కంపోస్ట్ యార్డ్‌కి వస్తున్నాయా లేదా..?వాటి పర్యవేక్షణ కోసం మేస్త్రి తప్పనిసరిగా అక్కడ అవసరం ఉంది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గైడ్‌లైన్స్‌ని ఈ కమిషనర్ పట్టించుకోవడం లేదని, కంపోస్ట్ యార్డ్ డెవలప్‌మెంటు గురించి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గైడ్‌లైన్స్ గురించి ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కమిషనర్‌కి తెలపాల్సిన అవసరం ఉంది. దీన్ని పరిశీలిస్తే శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు మేస్త్రీ పైన, కార్మికుల పైన కమిషనర్ ద్వారా కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు. ఇది ఎన్నికల నిబంధనకు కూడా విరుద్ధం. ట్రిబనల్ గైడ్‌లైన్స్‌ని, ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన శానిటరి ఇన్‌స్పెక్టరపై కమిషనర్ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. ఎలాంటి లావాదేవీలో గాని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏది చెబితే అది అమలు చేస్తున్నారు. దీంతో పర్యావరణ పూర్తిగా లోపించింది.


వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ స్పందించాలి

జాయింట్ కలక్టర్ జోక్యం చేసుకొని శానిటరి ఇన్‌స్పెక్టర్‌పై, మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా మున్సిపాలిటీ పైనే ఉంది. ఇన్ని పనులు కంపోస్ట్ యార్డ్ లో ఉన్న మేస్త్రి చేయాల్సి ఉండగా, కంపోస్టు యార్డులో మేస్త్రి అవసరం లేదని కమిషనర్ పేర్కొంటున్నారు. ఈ పనులన్నీ ఎవరు చేస్తారో తేల్చి చెప్పాల్సిన అవసరం ఉంది. కంపోస్ట్ యార్డ్ లో మేస్త్రిని యధాతథంగా కొనసాగించాలని ట్రేడ్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేస్తోంది. రాజకీయ అండదండలతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు అవినీతి, అక్రమాలకు హద్దే లేకుండా పోతోందని విమర్శించారు. సంబంధిత ఉన్నతాధికార్లు చర్యలు తీసుకోవాలన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యాన్ని గాడిలో పెట్టాలని, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కార్మికుల మధ్య తగాదాలు సృష్టిస్తూ గత పది సంవత్సరాల నుండి ఇక్కడే తిష్ట వేసిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ని పారిశుధ్య విభాగం నుండి తప్పించాలని, కంపోస్ట్ యార్డులో ఉన్న మేస్త్రీని యధాతథంగా అక్కడే కొనసాగించాలని, వెహికల్స్‌పై పర్యవేక్షణ ఉండాలని అక్కడ మేస్త్రి ఉంటేనే సాధ్యపడుతుందని సిఐటియు డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్ల సాధనకు మంగళవారం నుండి సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన మున్సిపల్ ఆఫీసు వద్ద ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
సోమవారం 13
మే 2024



ఓటరు నాడి.. అభ్యర్థుల్లో వేడి..!





ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఓటరు 'నాడి' తెలియక.. అభ్యర్థుల్లో 'వేడి' పెరిగిపోతోంది.. ప్రచారానికి ఎవరెళ్లినా 'మా ఓటు మీకే' అని ఓటర్లు చెబుతుండడంతో అసలు ఎవరికి వేస్తారో అనే భయం అభ్యర్థుల్లో నెలకొంది. ఓటర్ల నాడి తెలియక తాయిలాలు ఆదివారమూ కొనసాగాయి. అర్ధరాత్రివేళ మందు, చికెన్, డబ్బుల పంపిణీ యథేచ్ఛగా సాగింది. ఓటర్లను వాహనాల్లో తరలించేందుకు రంగం సిద్ధమయ్యింది. చిత్తూరు జిల్లాలో మొత్తం 96మంది అసెంబ్లీకి, 19మంది పార్లమెంట్‌కు బరిలో ఉన్నారు. తిరుపతి జిల్లాలో 133మంది, పార్లమెంట్‌కు 23మంది పోటీలో మిగిలారు.

ఎంపి స్థానాలు :

చిత్తూరు, తిరుపతి ఎంపి స్థానాలు రెండూ రిజర్వుడు. చిత్తూరులో టిడిపి నుంచి దగ్గుమళ్ల ప్రసాదరావు, వైసిపి నుంచి ఎన్.రెడ్డెప్ప, కాంగ్రెస్ నుంచి జగన్నాథం బరిలో ఉన్నారు. టిడిపికి అనుకూల వాతావరణం ఉందన్న చర్చ జరుగుతోంది. తిరుపతిలో సిట్టింగ్ ఎంపి మద్దిల గురుమూర్తి వైసిపి తరపున బరిలో ఉన్నారు. బిజెపి తరపున వరప్రసాద్ పోటీలో ఉన్నారు. కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్నారు. వైసిపి ఓట్లే ఎక్కువగా చీల్చే అవకాశం ఉంది. ఏదిఏమైనా హోరాహోరీగానే ఉంటుంది.

కుప్పం :

టిడిపి నుంచి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైసిపి నుంచి ఎంఎల్‌సి భరత్, ఇండియా వేదికగా కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల గోపి బరిలో ఉన్నారు. లక్ష మెజార్టీ లక్ష్యంగా చంద్రబాబు ప్రచారం చేస్తుండగా, ఎంఎల్‌సి భరత్‌ను గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని అధినేత జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నారు.

పలమనేరు:

మాజీ మంత్రి అమరనాథరెడ్డి టిడిపి తరపున బరిలో ఉన్నారు. సిట్టింగ్ ఎంఎల్ఎ వెంకటే గౌడ పోటీలో ఉన్నారు. నియోజకవర్గంలో ఐదేళ్లుగా ఏ అభివృద్ధి చేయలేదన్న ఆరోపణలు వెంకటేగౌడపై ఉన్నాయి. అమరనాథరెడ్డి ఈసారి ఛాన్స్ ఇవ్వాలని గడప గడపకూ అభ్యర్థించారు. కాంగ్రెస్ తరపున శివకుమార్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పోటీతో వైసిపి ఓట్లు చీలే అవకాశం కనిపిస్తుంది.

చిత్తూరు :

ఇద్దరూ కొత్తవారే. వైసిపికి విజయానందరెడ్డి, టిడిపికి గురజాల జగన్మోహన్‌రెడ్డి. కాంగ్రెస్ తరపున టిక్కిరాయల్ బరిలో ఉన్నారు. వైసిపి, టిడిపి మధ్య హోరాహోరీ ఉంది. ఇరువురూ పారిశ్రామికవేత్తలే కావడంతో పెద్దఎత్తున ఓటర్లకు పంపకాలు జరిగాయి.

పుంగనూరు :

వైసిపి తరపున మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తొమ్మిదోసారి పోటీలో ఉన్నారు. టిడిపి తరపున చల్లాబాబు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి మురళీమోహన్ యాదవ్ పోటీలో ఉన్నారు. బిసివై పార్టీ నుంచి బోడే రామచంద్రయాదవ్ గట్టి పోటీ ఇవ్వనున్నారు. మొదటినుంచి వివాదాల నియోజకవర్గంగా సమస్యాత్మకంగా ఉంది.

పూతలపట్టు :

మాజీ ఎంఎల్ఎ డాక్టర్ సునీల్ వైసిపి టికెట్ దక్కించుకున్నారు. ప్రముఖ జర్నలిస్టు డాక్టర్ మురళీ మోహన్ టిడిపి నుంచి బరిలో ఉన్నారు. సిట్టింగ్ ఎంఎల్ఎ ఎంఎస్‌బాబుకు సీటు రాకపోవడంతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఆయన వైసిపి ఓట్లే ఎక్కువగా చీల్చే అవకాశం ఉంది.

జీడీనెల్లూరు :

డిప్యూటీ సిఎం నారాయణస్వామికి టికెట్ తిరస్కరించడంతో, పెద్దకుమార్తె కళత్తూరు కృపాలక్ష్మికి ఇప్పించుకున్నారు. నారాయణస్వామి ఐదేళ్లలో నియోజకవర్గానికి ఏమీ చేయలేదన్న ప్రచారం ఉంది. దీనికితోడు గ్రూపుల గోల ఉంది. టిడిపి తరపున థామస్ కొత్తగా బరిలో దిగారు. కాంగ్రెస్ నుంచి రమేష్ బాబు పోటీలో ఉన్నారు.

నగరి :

సిట్టింగ్ మంత్రి ఆర్‌కె రోజా వైసిపి తరపున బరిలో ఉన్నారు. సొంతగూటిలోనే వ్యతిరేకత ఉండడంతో గెలుపు ధీమా తప్పిందని చెప్పవచ్చు. ఆర్‌కె రోజా వ్యతిరేక గ్రూపు అంతా టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో టిడిపి అభ్యర్థి గాలి భానుప్రకాష్‌కు అనుకూలం కానుంది. కాంగ్రెస్ నుంచి యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాకేష్‌రెడ్డి పోటీలో ఉన్నారు.

తిరుపతి :

సిట్టింగ్ ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్‌రెడ్డి బరిలో ఉన్నారు. చిత్తూరు నుంచి వలసొచ్చిన సిట్టింగ్ ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాస్‌కు ఆరంభంలో వ్యతిరేకత ఉన్నా, అందరినీ కలుపుకుపోవడంతో సానుకూల వాతావరణం ఉందన్న చర్చ నడుస్తోంది. సామాజిక సమీకరణల నేపథ్యంలో బలిజ, యాదవ, బ్రాహ్మిణ్ ఓట్లు అతనికి సానుకూలత ఉందని తెలుస్తోంది. పోటాపోటీగా ఉంది. సిపిఐ నుంచి పి.మురళి పోటీలో ఉన్నారు. వామపక్షాలు చేసిన పోరాటాలు, ఆపార్టీల ఆధ్వర్యంలో పేదలకు ఇళ్లు వేసిన కాలనీలు వీరికి అనుకూలంగా ఉన్నాయి.

చంద్రగిరి :

సిట్టింగ్ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెద్ద కుమారుడు మోహిత్‌రెడ్డి గత రెండేళ్లుగా నియోజకవర్గంలో అభ్యర్థిగానే పాదయాత్రలు చేస్తూ వచ్చారు. టిడిపి అభ్యర్థి పులివర్తి నాని గత రెండుసార్లుగా ఓటమిపాలు కావడంతో అతనిపై సానుభూతి కనిపిస్తోంది. ఇక్కడా పోటాపోటీనే తలపిస్తోంది. కాంగ్రెస్ నుంచి డాక్టర్ వాసు పోటీలో ఉన్నారు.

శ్రీకాళహస్తి :

మాజీ మంత్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్‌రెడ్డి టిడిపి తరపున పోటీలో ఉన్నారు. తండ్రి సానుభూతి, సిట్టింగ్ ఎంఎల్ఎ అవినీతి అక్రమాలు అతనికి ప్లస్ అవుతాయన్న చర్చ నడుస్తోంది. సిట్టింగ్ ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి తాను అందించిన సంక్షేమ పథకాలే తనను తప్పక గెలిపిస్తాయన్న ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోతుగుంట రాజేష్ ఉన్నారు.

సత్యవేడు :

సిట్టింగ్ ఎంఎల్ఎ ఆదిమూలంకు వైసిపి టికెట్ నిరాకరించడంతో టిడిపి తీర్థం పుచ్చుకుని బరిలో ఉన్నారు. అధికారంలో ఉన్నపుడు భూఅక్రమాలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. వైసిపి తరపున జీడీనెల్లూరు వాస్తవ్యుడు నూకతోటి రాజేష్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ తరపున బాలగురు బాబు బరిలో ఉన్నారు. ఇక్కట టిడిపి రెబల్స్‌గా జెడి, రమేష్‌బాబులు స్వతంత్రులుగా పోటీలో ఉన్నారు.

సూళ్లూరుపేట :


మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం కుమార్తె నెలవల విజయశ్రీ టిడిపి తరపున పోటీలో ఉన్నారు. సిట్టింగ్ ఎంఎల్ఎ కిలివేటి సంజీవయ్య బరిలో ఉన్నారు. అయితే వైసిపిలో రెండు గ్రూపులు ఇతనికి మైనస్‌గా ఉంది. కిలివేటి హయాంలోనే చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక వైసిపి ద్వితీయశ్రేణి నాయకులంతా వ్యతిరేకరంగా ఉన్నారన్న చర్చ ఉంది. కాంగ్రెస్ నుంచి శివ బరిలో ఉన్నారు.

గూడూరు :

మాజీ ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ టిడిపి తరపున పోటీలో ఉన్నారు. వైసిపి నుంచి మేరిగ మురళి బరిలో ఉన్నారు. గూడూరు సిట్టింగ్ ఎంఎల్ఎ వరప్రసాద్ సీటు రాకపోవడంతో బిజెపి తీర్థం పుచ్చుకుని తిరుపతి ఎంపిగా బరిలో ఉన్నారు. ఇక్కడ అధికార పార్టీపై తీవ్ర వ్యతిరేకత ఉందన్న చర్చ ఉంది.

వెంకటగిరి :

మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి పెద్ద కుమారుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి వైసిపి నుంచి బరిలో ఉన్నారు. టిడిపి తరపున మాజీ ఎంఎల్ఎ పులిగొండ్ల రామకృష్ణ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ తరపున పంటా శ్రీనివాసులురెడ్డి పోటీ చేస్తున్నారు. వైసిపి ఓట్లే చీల్చే అవకాశం కనిపిస్తుంది. పోటాపోటీగానే ఇక్కడ ఎన్నిక ఉండనుంది.



సర్వం సిద్ధం

- ఓటు హక్కు వినియోగించుకోనున్న 15,63,911మంది

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పోలింగ్‌కు ప్రభుత్వ యంత్రాగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆదివారం స్థానిక పివికెయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండీ పోలింగ్ సమాగ్రితో పోలింగ్ సిబ్బంది ప్రత్యేక వాహనాల్లో ఆయా పోలింగ్ పోలీస్ స్టేషన్స్‌కు తరలి వెళ్లారు. జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్, జాయింట్ కలెక్టర్ ఎన్నికల ప్రత్యేక అధికారులు పోలింగ్ సిబ్బందికి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాతంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ఆదేశాలు జారీ చేశారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లి నియోజకవర్గాలకు సోమవారం ఎన్నికలు జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 15,63, 911 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

నియోజకవర్గాల వారిగా పుంగనూరు –2,38,868, నగరి– 2,02,574, జీడినెల్లూరు 2,04,949, చిత్తూరు 2,02,550, పుతలపట్టు 2,20,999, పలమనేరు 2,67,896, కుప్పం 2,25,775 పురుష ఓటర్లు , 7,70,154 , మహిళా ఓటర్లు 7,93,682, థార్డ్ జర్డర్స్ 75 ఓటర్లున్నారు.

నియోజవర్గాల వారిగా పోటీలో ఉన్న అభ్యర్థులు చిత్తూరు పార్లమెంట్ 19, పుంగనూరు 8, నగరి 7, జీడి నెల్లూరు 11, చిత్తూరు 13, పూతలపట్టు 12, పలమనేరు 14, కుప్పం 13

ఢీఅంటే ఢీ అంటూ అధికార వైకాపా, ప్రతిపక్ష తెలుగుదేశం పోటీపడుతున్న చిత్తూరు నియోజకవర్గంలోమొత్తం ఓటర్లు : 2,2,0850 మంది,పురుషులు – 98,718 మంది, స్త్రీ లు – 1,04,101 మంది,థర్డ్ జండర్స్ : 31,పోలింగ్ కేంద్రాలు మొత్తం – 226,చిత్తూరు అర్బన్ మండలం పోలింగ్ కేంద్రాలు : 150,చిత్తూరు రూరల్ మండలం పోలింగ్ కేంద్రాలు : 31,గుడిపాల మండలం పోలింగ్ కేంద్రాలు : 45,రూట్లు – 23,సెక్టోరియల్ ఆఫీసుర్లు – 23 మంది.రూట్ ఆఫీసుర్లు – 23 మంది.బ్యాలెట్ యూనిట్లు – 226.కంట్రోల్ యూనిట్లు – 226.వి వి ప్యాట్లు – 226 ,పి ఓ లు – 226 మంది.ఏ పి ఓ లు – 226 మంది.ఓ పి ఓ లు – 904 మంది.మైక్రో అబ్జర్వర్లు – 42 మంది.రిజర్వు లి ఉన్న బి యు లు – సి యు లు – వి వి ప్యాట్లు –158,60 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్.


ఈవిఎం, వివి ప్యాడ్‌లతో పోలింగ్‌కు బయలుదేరుతున్న ఎన్నికల సిబ్బంది

ఈ గుర్తింపు కార్డులుంటే ఓకే...

ఎన్నికల్లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన సమయంలో ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డులను చూపించాలి. ఓటరు గుర్తింపు కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫోటో గుర్తింపు కార్డులను చూపించాలి.సార్వత్రిక ఎన్నికలు – 2024లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన సమయంలో ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫోటో గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చు.

ఏ గుర్తింపు కార్డులు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చంటే..

1. ఆధార్ కార్డ్,
2. జాబ్ కార్డ్,
3. బ్యాంక్/ పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్‌లు,
4. కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్,
5. డ్రైవింగ్ లైసెన్స్,
6. పాన్ కార్డ్,
7. ఎపిఆర్ కింద ఆర్‌జి జారీ చేసిన స్మార్ట్ కార్డ్,
8. భారతీయ పాస్‌పోర్ట్,
9. ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,
10. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం/ పీఎస్‌యూలు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోతో కూడిన సేవా గుర్తింపు కార్డులు,
11. ఎంపి , ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సి లకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు,
12. ప్రత్యేక వైకల్యం ఐడి కార్డ్, సామాజిక న్యాయం అండ్ సాధికారత భారత ప్రభుత్వం జారీ చేసిన కార్డులు.

పైన పేర్కొన్న 12 రకాల గుర్తింపు కార్డులను ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 33

- పోలింగ్‌కు 3వేల మంది పోలీసుల బందోబస్తు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పోలింగ్ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పోలీసులు గట్టబందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంచనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా మూడు వేల మంది పోలీసులతో పాటు కేంద్ర బలగాలను పోలింగ్ విధులు నిర్వహించనున్నారు. 33సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. జిల్లాలోని కుప్పం, పలమనేరు, పుంగనూరు అసెంబ్లి నియోజవర్గల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు. ఈ నియోజవర్గాల్లో ప్రత్యేక పోలీస్ భద్రత ఏర్పాటు చేయనున్నారు. పుంగనూరులో చోటు చేసుకున్న ఘటనలో పోలీస్ యంత్రాగం ఈ నియోజకవర్గలో కేంద్ర బలగాలను ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఏర్పాటు చేస్తోంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలో చోటు చేసుకున్నా వెంటనే జిల్లా కేంద్రానికి తెలిసేలా జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయంలో కమెండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. డయల్ 100 లేదా 9440900005 జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు సమాచారం అందించాల్సి ఉంటుంది.



ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోనేలా 3000మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, 236రూట్ మొబైల్ పార్టీలతో నిరంతరం గస్తీ.కిటికల్ పోలింగ్ బూత్‌ల వద్ద అదనపు బలాగాలతో భద్రత పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులు, మాజీ సైనికులను కూడా విధి నిర్వహణలో భాగస్వామ్యం చేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి అదనపు పోలీసులను ఎన్నికల విధుల్లో ఉపయోగిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు హెచ్చరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను ఇప్పటికే గుర్తించామని మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ, పూర్తి భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు ఆ పరిశరాలలో ఉండకూడదు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న ఆంక్షలను పక్కాగా అమలు చేయనున్నారు. ఓటర్లు తప్ప వేరే వారు ఎవరు 100 మీటర్ల పరిధి లోనికి రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. చెక్ పోస్ట్‌ల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్ ముందు రోజు నుండి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు 144 సెక్షన్‌ను అమలులో ఉంటుది. లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే కేసులు నమోదు చేయనున్నారు. గత ఎన్నికల సమయంలో నిర్వర్తించిన విధి విధానాలను పరిగణలోనికి తీసుకోని మరింత పకడ్బందిగా, పారదర్శకంగా ఓటింగ్ జరిగేల తగు చర్యలు తీసుకున్నారు. 236రూట్ మొబైల్ పార్టీలతో కేటాయించిన రూట్ లలో వారు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ఉంటారని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎవరైనా మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌ను అతిక్రమిస్తే వారి పైన చట్ట పరమైన చర్యలుతీసుకోనున్నారు.

పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: పోలింగ్ ప్రక్రియ లో భాగంగా చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పీవీకేఎన్ కాలెజీ లోని ఏర్పాట్లు, ఈవీఎం.. స్ట్రాంగ్ రూములు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలుచిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ శ్రీ రాజా గోపాల్ రెడ్డి గారి సమక్షంలో మరియు పోలీస్ సిబ్బందితో ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు ఎన్నికల విధులకు వెళ్లే సిబ్బందికి రవాణా సౌకర్యాలు వంటి వాటిపై ఆరాదీశారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా బందోబస్తు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఎస్పీ గారు సిబ్బందికి ఆదేశించారు.

పోలింగ్ స్టేషన్లలో పకడ్బందీ ఏర్పాట్లు: తహశీల్దారు



ప్రజాశక్తి-వాకాడు: మండలంలోని 36 పోలింగ్ స్టేషన్లలో పకడ్బందీ ఏర్పాట్లు చేసి సిబ్బందికి, ఓటర్లకు మౌలిక వసతులు కల్పించామని వాకాడు తహశీల్దారు ఎన్వి నరసింహారావు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేక రులతో మాట్లాడుతూ మండలం లోని ప్రత్యేకంగా పలు చోట్ల పోలింగ్ స్టేషన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఆర్డీవో కార్యా లయంలో కలెక్టర్ పలు సూచనలు అందించారన్నారు. పోలింగ్ స్టేషన్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా పటిష్టమైన చర్యలు తీసు కుంటామని తెలిపారు. మండ లంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియో గించుకోవాలని తెలిపారు.



అగ్ని మాపక వాహనం ఆలస్యమై అగ్నికి ఆహుతి అయిన ఫర్నీచర్ దుకాణం (ఫైల్ ఫోటో)

అమలుకు నోచని 'అగ్నిమాపక కేంద్రం'

ప్రజాశక్తి -వి కోట : మండల కేంద్రమైన వి కోటలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు నాయకుల హామీలకే పరిమితమైంది. సుదూరంలో వున్న కుప్పం నుంచి అగ్నిమాపక యంత్రం వచ్చేలోపు ప్రమాదాల్లో అపార నష్టం సంభవిస్తోంది. ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తామని నాయకులు ఇచ్చిన హామీ నెరవేరక కలగానే మిగులుతోంది. వచ్చే వేసవిని దృష్టిలో వుంచుకుని తమ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసి అగ్ని ప్రమాదాల నష్టాన్ని నివారించాలని వికోట మండల వాసులు కోరుతున్నారు.

వికోట మండల పరిధిలో 18 గ్రామ పంచాయతీలు వున్నాయి. ఈ గ్రామాల్లో తరచూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బాధితులు అగ్నిమాపక కేంద్రానికి ఫోను ద్వారా సమాచారం అందించినా సుమారు 40 కిలోమీటర్ల దూరం లోని కుప్పం, పలమనేరు ప్రాంతాల నుండి అగ్నిమాపక సిబ్బంది వచ్చే లోపు జరగాల్సి అపార నష్టం జరిగిపోతూనే ఉంది. మండల కేంద్రమైన వి కోటలో మూడు సినిమా హాళ్లు, పలు విద్యాసంస్థలు, సుమారు మూడు కిలోమీటర్ల మేర దుకాణ సముదాయాలు, పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు రెండు జాతీయ రహదారులు అనుసంధానమై ఉన్నాయి. వీటి పరిధిలో అప్పుడప్పుడూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తూనే వున్నాయి. దశాబ్దాల కాలంగా స్థానిక ప్రజలు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకై ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి వారు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పడుతోంది. అంతలోపు జరగాల్సిన నష్టం జరిగి బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మూడు నెలల క్రితం కస్తూరి నగరం సమీపంలో ఎక్స్‌ప్రెస్ హైవే పనులు జరుగుతున్న ప్రాంతంలో టిప్పర్ కు విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది. టిప్పర్‌కు నిప్పు అంటుకుంది. విషయం తెలుసుకున్న పలమనేరు అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు అది పూర్తిగా కాలి బూడిదయింది. సుమారు 25 లక్షల రూపాయలు మేర నష్టం వాటిల్లింది. కెజిఎఫ్ మార్గంలో కోళ్ల ఫారంలో నిర్వహిస్తున్న ఫర్నిచర్ కుటీర పరిశ్రమలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించడంతో కుప్పం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోపు ఫర్నిచర్ దుకాణం పూర్తిగా కాలిపోయి సుమారు 20 లక్షల రూపాయలకు పైగా ఆస్తి నష్టం సంభవించింది. వీటితో పాటు వేసవి కాలంలో తరచూ గడ్డి వాములు, పూరి గుడిసెలు అగ్నికి ఆహుతి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చుతున్నాయి. వీటి నివారణకు వికోట కేంద్రంగా అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని దశాబ్దాల కాలంగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న వికోట మండలానికి చెందిన నాయకులు మండల కేంద్రమైన వికోటలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఓటర్లకు అందని ఓటర్ల స్లిప్పులు

ప్రజాశక్తి - సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని పలువురు ఓటర్లకు ఓటర్ల స్లిప్పులు సక్రమంగా అందలేదు. సార్వత్రిక ఎన్నికలకు మరో కొద్ది గంటలు మాత్రం వ్యవధి ఉండడంతో ఓటరు స్లిప్పులు అందని ఓటర్లలో ఆందోళన వ్యక్తం అవతోంది. ఓటు వేయడానికి ఓటరు స్లిప్‌తో పోలింగ్ కేంద్రానికి చేరుకుంటే అక్కడ ఎన్నికల అధికారులు, పోలింగ్ ఏజెంట్లు ఓటరు ఐడి నెంబర్‌ను సులభంగా తెలుసుకుని ఓటు వేయడానికి వీలవుతుంది. ఓటరు స్లిప్‌తో పాటు ఎన్నికల సంఘం సూచించిన ఏదైనా గుర్తింపు కార్డును తీసుకెళ్లాల్సి వుంది. ఓటర్లకు ఓటర్ల స్లిప్ పంపిణీ విషయంపై జిల్లా ఎన్నికల అధికారులు వారం రోజులుగా దిశా నిర్దేశం చేస్తున్న స్థానిక ఎన్నికల అధికారులు దీనిపై నిర్లక్ష్యం చూపడంతో ఓటరు స్లిప్పులు మండలంలోని కొన్ని పంచాయతీలలో కొందరు ఓటర్లకు అందలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు మండల పరిధిలోని దాసుకుప్పం, మదనంబేడు, కన్నవరం తదితర గ్రామాల్లో పలువురు ఓటర్లకు ఓటు స్లిప్పులు ఇప్పటి వరకు అందలేదు. దీనిపై ఎన్నికల అధికారి స్పందించాల్సి ఉంది.

పట్టించుకోని ఎన్నికల అధికారులు



కనుమరుగవుతున్న 'కొండలు'

- కోట్లల్లో గ్రావెల్ మాఫియా ఆర్జన
- పరిమితులకు మించి తవ్వకాలు
- కాసులు కురిపిస్తున్న ఎర్రబంగారం
- గ్రామస్తుల ఫిర్యాదులన్నీ బుట్టదాఖలు

ప్రజాశక్తి - ఓజిలి

కొండలు కరిగిపోతున్నాయి.. కొన్నాళ్లు పోతే కొండలు కనుమరుగై చరిత్రలోనే నిలిచిపోయే ప్రమాదం లేకపోలేదు. గ్రావెల్ మాఫియాకు ఎర్రబంగారం కాసులు కురిపిస్తుండడంతో యంత్రాలతో కొండలను పీల్చి పిప్పి చేస్తున్నారు. అక్రమ మార్గాల్లో గ్రావెల్ దందా యధాతథంగా సరిహద్దులు దాటుతోంది. వేలాది క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తవ్వకాలతో ప్రకృతి వనరులు ధ్వంసం అవుతు న్నాయి. ఒక లారీ గ్రావెల్ రూ.20వేలు ధర పలుకుతోంది. మాచవరం గ్రామం నుంచి రోజుకు 20 ట్రిప్పులు తరలిస్తుండటం గమనార్హం.

నాయుడుపేట మండలం మేనకూరు పరిశ్రమ వాడలకు, లేఔట్లకు గ్రావెల్‌కు మంచి డిమాండ్ ఉంది. విలువైన ఎర్ర బంగారం ఓజిలి మండలం మాచవరం పరిధిలో ఉంది. కొందరు పిండిచేస్తూ ఎర్ర బంగారాన్ని తవ్వి భారీ స్థాయిలో గ్రావెల్ అక్రమ మార్గాన రాత్రికి రాత్రే దర్జాగా దాటించేస్తున్నారు. అధికారులే 'సిసి కెమెరాలు'గా ఈ అక్రమ ఆర్జనకు ఉపయోగ పడుతుందన్నారనేది కాదనలేని నిజం. ఓజిలి మండలంలోని ముమ్మయి పాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 226లో గతంలో ఓ వ్యక్తికి గ్రావెల్‌కోసం 9 ఎకరాల వరకు అనుమతి ఇచ్చారు. అయితే పరిధికి మించి గ్రావెల్ అక్రమ రవాణా సాగుతుందని గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రేక్షకపాత్ర పోషించారు. పరిసర ప్రాంతం చుట్టూ కొన్ని ఎకరాల విస్తీర్ణంలో గ్రావెల్‌ను అడ్డగోలుగా కొల్ల గొడుతున్నారు. పరిమితులు ఒకచోట గ్రావెల్ తరలింపులు మరో చోట అన్న చందంగా ఈ దందా సాగుతోంది. గ్రామస్తులు సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేసినా బుట్టదాఖలే అవుతున్నాయన్న విమర్శలున్నాయి. 'కంచే చేను మేస్తే' అన్న చందంగా కాపాడాల్సిన రెవెన్యూ, గనుల శాఖే అక్రమ దందాకు అండగా నిలిస్తే కాపాడేవారు ఎవరు? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు సాగిస్తున్న దృశ్యం

ఓటర్లకు మైథిలీ హాస్పిటల్స్ ప్రత్యేక సేవలు

- సామాజిక బాధ్యతలో డాక్టర్ మైథిలీ వినూత్న ఆలోచన

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :

నిత్యం సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ తమ శక్తి మేరకు సేవలందించే గూడూరు మైథిలీ హాస్పిటల్స్ యాజమాన్యం డాక్టర్ మైథిలీ రమణ బాబు దంపతులు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను గౌరవించే దృక్పథంతో వినూత్న ఒరవడికి శ్రీకారం చుట్టారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లు అందరికీ మైథిలీ హాస్పిటల్ వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలలో ఓట్లు వేయనున్న ఓటర్లకు మైథిలీ హాస్పిటల్ వారు మూడు నెలలపాటు ఓపి, ఒక సంవత్సరం పాటు టెలి కన్సల్టెన్సీ చూడనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి మైథిలీ మాట్లాడు తూ ఓటు హక్కు రాజ్యాంగం మనకు కల్పించిందని ప్రజాస్వామ్య పరిరక్ష ణకు వజ్రాయుధం లాంటి ఓటును ఉపయోగించుకొని సరైన వ్యక్తిని ఎన్ను కుంటే దేశానికి చా లా సేవ చేసిన వాళ్లం అవుతా మన్నా రు. ఎవరికి అయినా ఓటు వేయొచ్చు అని అయితే మనం ఓటు హక్కును తప్పకుండా వినియోగించు కోవాలన్నారు. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయడం వల్ల అనర్హులు, సమాజానికి చీడపురుగు లాంటి వారు ప్రభుత్వాన్ని ఏర్పరుస్తారన్నారు. అందువల్ల అందరూ కష్టాలు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందన్నారు. విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేయాలని డాక్టర్ మైథిలీ ఓటర్ల కు పిలుపునిచ్చారు. ఓటు హక్కును బాధ్యతతో సద్వినియోగం చేసుకునే వారికి తమ హాస్పిటల్ ద్వారా ప్రత్యేక సేవలు అందించడం తమ వంతు బాధ్యతగా భావిస్తున్నట్లు మైథిలీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది.



బస్టాండ్ ఇక్కడ.. బస్సు ఎక్కడ?

- మరమ్మతులకు నోచుకోని బస్టాండ్
- అధికారుల నిర్లక్ష్యం
- ఇబ్బందుల్లో ప్రయాణికులు

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: కెవిబిపురం మండల ప్రయాణికుల కోసం లక్షలు వెచ్చించి నిర్మించిన బస్టాండు అధికారుల నిర్లక్ష్యం కారణంగా పర్యవేక్షణ కొరవడడంతో నిరుపయోగంగా మారింది. దీంతో బస్టాండుకు బస్సులు రాక ప్రయాణి కులు రోడ్లపైనే గంటలు తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారుల స్పందన లేకపోవడంతో బస్టాండు ప్రయాణికులు లేక వెల వెలపోయింది. అటు బస్సులు రాక, ఇటు ప్రయాణికులు లేక బస్టాండు పచ్చిక, పిచ్చి మొక్కలతో కనిపిస్తోంది.

కెవిబిపురం మండల కేంద్రంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలకు కెవిబి పురం వచ్చి బస్సు ఎక్కాల్సి వుంది. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకుని 2009లో సుమారు 30 లక్షల రూపాయల వ్యయం తో బస్టాండ్ నిర్మించారు. ఆ తర్వాత ప్రజలకు, ప్రయాణి కులకు ఈ బస్టాండు ఎంతగానో ఉప యోగ పడింది. ఆ తర్వాత అధికారుల నిర్లక్ష్యం కార ణంగా బస్సులు రాకపోకలు ఆగిపోయాయి. క్రమంగా బస్టాండ్ చెత్తాచెదారంతో అధ్వాన స్థితికి చేరుకుంది. అప్పటి నుండి ప్రయాణికులకు నిలవడానికి నీడ కరువైంది. కూర్చో వడానికి చోటు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టు న్నారు. మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నా యి. అందులో ఒక్కొక్క పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులు చదువుతున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి ఆ విద్యార్థులు పాఠశాలకు వచ్చి వెళుతుంటారు. బస్టాండ్ లేకపోవడంతో విద్యార్థులు బస్సులు వచ్చే వరకు రోడ్లపై అటు ఇటు తిరుగుతూ ప్రమాదాలకు గురవుతు న్నారని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళ నలకు గురవు తున్నారు.



బస్టాండ్ లేక రోడ్లపై నిరీక్షిస్తున్న ప్రయాణికులు



చెత్త చెదారంతో నిండిన బస్టాండ్

చెట్ల కిందే నిలబడాల్సి వస్తోంది..



బస్టాండ్ లేకపోవడం వల్ల చెట్లు కిందే షాపుల వద్ద నిలబడుకుంటూ కూర్చోవడానికి స్థలం లేక బస్సు వచ్చే వరకు నిలబడాల్సి వస్తోంది. ఆ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.. వర్షాకాలం వస్తే వర్షం లో తడుస్తూ గొడుగులు పట్టుకుని నిలవడానికి చోటు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..

- ఈశ్వరయ్య, ప్రయాణికుడు.

బస్టాండుకు మరమ్మతులు చేయాలి



విద్యార్థులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ మరమ్మ తులు గుర్తె సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు పట్టించు కోకపోవడం అధికారులు, నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరం. అధికారులు వెంటనే స్పందించి మండల కేంద్రంలో బస్టాండుకు మరమ్మతులు చేసి ప్రతి బస్సును బస్టాండ్ ఆవరణకు వచ్చి ప్రయాణి కులను తీసుకుని వెళ్లేలా చూడాలి.

- నాగరాజ్, ప్రయాణికుడు.

వలస 'బతుకు'లు

- రాజస్థాన్ నుంచి ఓజిలికి..
- పొట్టకూటి కోసం పడరాని పాట్లు

ప్రజాశక్తి - ఓజిలి: 'కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం, జాలరి పగ్గం, సాలెల మగ్గం, శరీర కష్టం స్ఫూరింపచేసి.. గొడ్డలి, రంపం, కొడవలి, నాగలి సహస్ర వత్తుల సమస్త చిహ్నాలు' అని శ్రీశ్రీ దేశంలో చేతివృత్తులను కీర్తిస్తూ రాసిన కవిత్వం ఇక్కడ గుర్తు రాకమానదు. భాష, ప్రాంతం వేరైనా. జీవన పోరాటం ముందు అన్నీ బలాదూర్. ఆధునిక యుగంలో మరయంత్రాలతో పోటీపడి ఎండకు, చలికి తట్టుకొని కమ్మరి పని చేస్తూ జీవన పోరాటం సాగిస్తున్నారు.

రాజస్తాన్ రాష్ట్రానికి చెందిన కుటుంబాలు పిల్లాజెల్లలతో ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి జిల్లా ఓజిలి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రతి ఏటా వలస వస్తుంటారు. రోడ్డు పైనే వంటా వార్పు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఆడ, మగ, పిల్లలు, ముసలి అన్న తేడా లేకుండా అందరూ కష్టపడతారు. ఇనుమును కొలిమిలో కాల్చి రకరకాల పనిముట్లు తయారు చేస్తున్నారు. కఠినమైన ఇనుమును కరిగించి కావలసిన రీతిలో మలచి పనిముట్లు తయారు చేసే వీరికి తమ జీవితాలు ఎలా మలుచు కోవాలో తెలియదు. సంచార జాతి వలె చలికి, ఎండకు తట్టుకొని బతుకు బండి లాగుతున్నారు. పండు ముసలి మొదలు పాలుతాగే పిల్లలు వరకు ఇదే పనిలో ఉంటున్నారు. లారీ కమాన్ ముక్కలు కేజీ రూ.30 చొప్పున కొనుగోలు చేస్తారు. కొలిమి కాల్చడానికి బొగ్గును కొంటారు. వీటి ద్వారా కొలిమి కాల్చి వివిధ రకాల ఇనుము పనిముట్లు తయారు చేసి విక్రయిస్తున్నారు. రోజుకు సుమారుగా రూ. 4 వేలు నుండి రూ. 5 వేలు వరకు అమ్మకాలు ఉంటాయని మహేందర్ సింగ్ తెలిపారు. పెట్టుబడి పోను మిగిలింది వీరి కష్టానికి ప్రతిఫలం. కుటుంబమంతా ఒళ్లొంచి పనిచేస్తే గాని వీరి నోట్లోకి ముద్ద పోదు. వీరి పిల్లలకు బడులుండవు. వీరితో పాటే వారూ సంచార జీవనం గడపాల్సిందే.


జీవనం కోసం రాజస్థాన్ నుంచి ఓజిలికి వసల వచ్చిన కార్మికులు

ముళ్ల పొదలతో ప్రమాదం అధికారులు స్పందించాలి..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: రోడ్డుకు ఇరు వైపులా దట్టంగా పెరిగిన ముళ్ల పొదలు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తోందని ప్రజలు వాపోతున్నారు. పుత్తూరు నుంచి ఎలకాటూరు మీదుగా నగరి వెళ్లే బస్సు రాకపోకలకు అడ్డంకిగా మారింది. పాళమంగలం దాటిన తర్వాత సింగిల్ రోడ్డు కావడంతో ఎలాకాటూరు సమీపంలో రోడ్డుపై ముళ్ల పొదలు ఏపుగా పెరిగి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కంగా మారింది. దీంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. బస్సులో కిటికీకి పక్కనే కూర్చున్న వారి కళ్లకు ఈ ముళ్ల చెట్లు తగిలి గాయాలు పాలు కావాల్సి వస్తోందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ప్రమాదాలకు కారణమవు తున్నా ఈ ముళ్ల చెట్లను వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు స్పందించాల్సి వుంది.

నిబంధనలు నిల్!

- మురుగు కాలువల్లో డైయింగ్ ఫ్యాక్టరీల నీళ్లు
- ఆస్తమా, చర్మ వ్యాధులతో ప్రజలు సతమతం
- బోర్లు, పైపులైను నీటిలో కలుషితం
- నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న డైయింగ్ ఫ్యాక్టరీలు నిబంధన లు మరిచి రంగు నీళ్లను స్థానిక కాలువల్లో వదులుతున్నారు. ఈ కారణంగా పరిసరాలు కలుషితమై బోర్లు, తాగునీటి పైపు లైన్లలో రంగు నీరు కలుస్తోంది. ఆ నీటిని తాగితే చర్మవ్యాధులు వ్యాపిస్తు న్నాయని నారాయణవనం మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు అరుణానదిలో రంగునీరు ప్రవహి స్తుండడంతో అందులో చేపలు మృత్యు వాతపడుతున్నాయి. ఎలాంటి నింధనలు పాటించని డైయింగ్ ఫ్యాక్టరీలపై రెవెన్యూ, కాలుష్య నియంత్రణ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సి వుంది.

మండల కేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న డైయింగ్ ఫ్యాక్టరీలు ప్రజలకు హాని కలిగిస్తున్నాయి. ప్రజలు చర్మవ్యాధులతో భయాందోళనకు గురవు తున్నారు. అరుణా నదిలోని చేపలు సైతం ఈ రంగు నీళ్ల కారణంగా మృత్యువాత పడుతున్నాయి. నారాయణవనం మేజరు పంచాయతీలోనే సుమారు 15 డైయింగ్ ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. డైయింగ్ ఫ్యాక్టరీల ద్వారా విడుదలయ్యే రసాయ పదార్థాలను దర్జాగా మురికి కాలువలో వదిలేయడంతో అవి మంచి నీటి బోరులు, పైప్ లైన్లను, బోరు బావుల్లో కలుషితమై ప్రజలకు రోగాలు తెచ్చి పెడుతున్నాయి. వాస్తవానికి డైయింగ్ ఫ్యాక్టరీలను నడిపే వ్యక్తులు రెవెన్యూ పొల్యూషన్ అధికారుల అనుమతి తప్పక తీసుకోవాల్సి వుంది. ఆ తరువాత అనుమతి తీసుకున్న డైయింగ్ ఫ్యాక్టరీ నీళ్లను ఎట్టి పరిస్థితు ల్లోనూ మురికి కాలువల్లో కలపకూడదు. ఈ నీటిని నిల్వ ఉంచడానికి పెద్ద పెద్ద గుంతలను ఏర్పాటు చేసుకోవాలి. తవ్వుకున్న గుంతల్లోనే ఈ రంగు నీళ్లను వదులుకోవాలి. అయితే ఈ నిబంధన లకు విరుద్ధంగా మురికి కాలువల్లో కలవడంతో ప్రజలు అనేక రకాల రోగులకు గురి అవుతున్నారు. ఇందులో ప్రధానంగా చర్మవ్యాధులు , ఆస్తమా వ్యాధులతో ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు.



నిద్రావస్థలో అధికారులు

ఈ డైయింగ్ ఫ్యాక్టరీలను మూసి వెయ్యాలంటూ సుమారు ఏడేళ్ల క్రితం కమ్యూనిస్ట్ నాయకులు స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట రెండు రోజుల పాటు నిరాహార దీక్షలు చేపట్టారు. అప్పట్లో తాత్కాలికంగా డైయింగ్ ఫ్యాక్టరీలను నిలిపివేశారు. ఆ తర్వాత మళ్లీ డైయింగ్ ఫ్యాక్టరీలు మళ్లీ కొనసాగుతున్నాయి. మురుగు కాలువల్లో వదిలే రంగు నీళ్లు చివరకు అరుణానధిలో కలుస్తోంది. అరుణా నదిలోకి ఈ రంగు నీళ్లు కలవడం వల్ల నారాయణవనంతో పాటు సముదాయం, కీళగరం, బొప్పరాజుపాలెం గ్రామ సమీపంలోని బోరు బావుల్లోనూ ఈ రంగు నీళ్లు వస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని పొల్యూషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా డైయింగ్ ఫ్యాక్టరీ యజమానులు ఇచ్చే నెలసరి కమీషన్లతో పట్టించుకోవడంలేదనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా డైయింగ్ ఫ్యాక్టరీలపై రెవెన్యూ, కాలుష్య నియంత్రణ అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



బస్సుల కొరత ప్రయాణికుల ఇక్కట్లు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్:

ఎన్నికల నిర్వహణకు ఆర్‌టిసి బస్సులు కేటాయించడంతో పుత్తూరు ఆర్‌టిసి డిపో పరిధిలో బస్సులు కరువయ్యాయి. ఈ కారణంగా వందలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. పుత్తూరు డిపో పరిధిలో 90 బస్సుల వరకు వివిధ రూట్లలో నడుస్తున్నాయి. ఆదివారం ఉదయం బస్సులను ఒకటో, రెండో తప్ప తక్కిన బస్సులను ఎన్నికల విధులకు కేటాయించడంతో పుత్తూరు డిపో ఆవరణలో వందలాది మంది ప్రయాణికులు ఉదయం 6 గంటల నుండి నిరీక్షించారు. సత్యవేడు రూటులో పిచ్చాటూరు, నాగలాపురం వెళ్లే వారికి బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఎన్నికల సమయంలో ప్రత్యామ్నా యంగా బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కష్టాల కడలిలో ఇటుక బట్టీ కార్మికులు

- చాలీచాలని కూలీ
- అందని ప్రభుత్వ పథకాలు
- స్పందించని అధికారులు

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: మండల వ్యాప్తంగా ఇటుకల బట్టీలలో పనిచేస్తున్న వందల మంది కార్మికులు రోజూ గిట్టుబాటు కాని కూలి డబ్బుతో కడుపు నిండని తిండితో జీవనం సాగిస్తున్నారు. ఎక్కడో పక్క రాష్ట్రం తమిళనాడు సేలం, తదితర ప్రాంతాల నుంచి ఉపాధి కోసం ఇక్కడికి వచ్చి ఇటుకల బట్టీలో కూలీలుగా పనిచేస్తున్నారు. వారి నివాసానికి సౌకర్యాలు లేక ఇటుకల బట్టీల వద్దే చిన్న టెంట్లు ఏర్పాటు చేసుకుని దుర్భర జీవనం సాగిస్తున్నారు. వారికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడంలేదు. అధికారులు స్పందించకపోవడంతో కష్టాల కడలిలో జీవనం సాగిస్తున్నారు.

పుత్తూరు మండలంలోని అగ్రహారం, గొల్లపల్లి, ఎగువ గూళ్లూరు, పిళ్లారిపట్టు, తాయిమాంబాపురం, తడుకు, ఈసలాపురం, ఎగువగూళ్లూరు, తిరుమలకుప్పంచ కెబిఆర్‌పురం, తదితర ప్రాంతల్లో ఇటుకల బట్టీలు వందల సంఖ్యలో వున్నాయి. వీటి పరిధిలో సుమారు 350 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి రోజుకు 350 నుంచి 400 రూపాయల వరకు కూలి వస్తోంది. తమిళనాడు సేలం, మహారాష్ట్ర, ఒడిస్సా, బీహార్ రాష్ట్రాల నుంచి కార్మికులు తమ కుటుంబాలతో వలస వచ్చి ఇక్కడ పనిచేస్తున్నారు. ఇది తమ జీవనానికి ఏమాత్రం చాలడం లేదని నిత్యావసరాలు ఆకాశాన్ని అంటిన ప్రస్తుత రోజుల్లో రోజుకు రెండు పూటలు మాత్రమే పొట్ట నింపు కుంటున్నామని వారు వాపోతున్నారు. తమకు వచ్చే కూలి చాలదని యజమానిని ప్రశ్నిస్తే పని మానేయాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తమకు మరో పని తెలియక, మరో చోటుకి వెళ్లలేక చాలాకాలంగా వీటిపైనే ఆధారపడి బతుకుతున్నామని వాపోయారు.

నివాసానికీ కష్టమే..

ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన కార్మికులకు పనిచేస్తున్న ఇటుకల బట్టీలే నివాస స్థలాలుగా మారాయి. ఇటుక బట్టీల యాజమానులు కేటాయించిన స్థలంలోనే వారు రేకుల షెడ్లు, చిన్న పాటి టెంట్లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. చాలీచాలని టెంట్లలో వర్షం, చలికి, ఎండకు తీవ్ర కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అందని ప్రభుత్వ పథకాలు

సుదూర ప్రాంతాలు (రాష్ట్రాల) నుంచి వచ్చిన తమకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడంలేదని వాపోతున్నారు. అధికారులను అడిగితే రేషన్ కార్డులు వుంటేనే పథకాలు వస్తాయని పేర్కొంటున్నారని తెలిపారు. తమ సొంత ప్రాంతాల్లోనూ తమకు రేషన్ కార్డులు లేవని చాలా రోజుల క్రితమే వలస వచ్చామని కార్మికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి తమకు రేషన్ కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలు ఇప్పించాలని వారు కోరుతున్నారు.

పిల్లలకూ అందని విద్య

కార్మికుల పిల్లలకూ సరైన విద్య అందడంలేదు. తమకు సమీపంలో పాఠశాలలు ఎక్కడ వున్నాయో, ఎలా చేర్చాలో తమకు తెలియడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి విద్యను అందించాలని వారు కోరుతున్నారు.



ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ



- ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి
- జాయింట్ కలెక్టర్, ఆర్‌వో శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నియోజకవర్గంలో సోమవారం నిర్వహించే పోలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక పివికెయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ ప్యాచింగ్ సెంటర్‌లో నగర పాలక సంస్థ కమిషనర్, ఏఆర్‌వో డాక్టర్ జె.అరుణ, గుడిపాల మండల తహశీల్దార్, ఏఆర్‌వో విజయలక్ష్మి, శ్రీనివాసులు రెడ్డిలతో కలసి మీడియా సమావేశంలో ఆర్ఓ మాట్లాడుతూ 172-చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంకు సంబందించి సోమవారం ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించడానికి అన్ని చర్యలు పూర్తి చేయడం జరిగిందన్నారు. డిస్ ప్యాచింగ్ సెంటర్‌లో 23కౌంటర్లు ఏర్పాటు చేసి సెక్టోరియల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారిగా అసెంబ్లీకి, పార్లమెంట్‌కు సంబంధించి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను, మెటీరియర్లన్నీ వచ్చాయా లేవాని చెక్ చేసుకోవాలన్నారు. బెల్ కంపిణి ఇంజనీర్లు ద్వారా ఈవియంలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. సెక్టోరియల్, రూట్ ఆఫీసుర్లు, పివోలు, ఏపివోలు, ఓపిఓలు, మైక్రో మైక్రో అబ్జర్వర్లు, వీడియో గ్రాఫర్లు పోలీస్ సిబ్బంది అందరూ వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బస్సులు బయలుదేరి సాయంత్రం 4గంటలకల్లా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవలన్నారు. రాత్రికే పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఫర్నిచర్స్ ఏర్పాటు చేసుకోవాలని, పోలింగ్ ఏజెంట్లుతో మాట్లాడుకొని 13న ఉదయం 5.30గంటలకల్లా పోలింగ్ కేంద్రాలకు రావాలని ఏజెంట్లు తెలపాలన్నారు. మాక్ పోల్‌లో 50 ఓట్లు వేయించాలి, తర్వాత వాటిని బ్లాక్ కవర్లో భద్రపరచాలన్నారు. 7గంటల కల్లా ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సెక్టోరియల్ ఆఫీసర్లు వాటిని పరిశీలించాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటుకు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రచార మాధ్యమాల ద్వారా ఓటు వినియోగంపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు ఎక్కడైనా ఫోల్డింగ్ ఇబ్బందులు కలిగిస్తే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎలక్షన్స్ డిటీలు హిమగిరి, ఎస్ఓ సౌందర్యరాజన్, తదితరులు పాల్గొన్నారు.

సదుంలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



ప్రజాశక్తి-సదుం: మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నోడల్ అధికారి ఎంపీడీవో రాజశేఖర్ బాబు ఆదివారం సదుం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 34పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో మొత్తం ఓటర్లు 27,925మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 13,749మంది, మహిళలు 14,175మంది, ఒక ట్రాన్స్ జెండర్ ఉన్నట్లు ఆయన తెలిపారు. సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధికంగా ఆరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండలానికి సంబంధించిన వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఇరిగేషన్ ఏఈ మదన్ మోహన్, పిఆర్ ఏఈ వినోద్ కుమార్, ఎంఈఓ దామోదర్ సెక్టోరియల్ అధికారులుగా ఎన్నికల విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. బందోబస్తుకు సంబంధించి పుంగనూరు రూరల్ సర్కిల్ సిఐ క్రిష్ణారెడ్డి అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ వెంకట నరసింహులు సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. నంజంపేట, గట్టువారిపల్లి, సోమల, కందూరు తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడి పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుపై వారిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ జరిగే సమయంలో పూర్తిస్థాయిలో బందోబస్తు నిర్వహిస్తామని ఎలాంటి అల్లర్లకు గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు పోలింగ్‌కి సర్వం సిద్ధం

- తహశీల్దార్ జయంత్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో జరిగే అసెంబ్లీ పార్లమెంటు స్థానాలకు పోలింగ్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ జయంత్ మీడియాకు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం నాలుగు రూట్లుగా విభజించామన్నారు. 41పోలింగ్ బూత్‌లలో ఏర్పాట్లు చేశామన్నారు. 2046మంది సిబ్బంది విధుల్లో ఉన్నట్లు వివరించారు. మండలంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకుండా సజావుగా ఈ ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.



స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోండి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివ



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: గంగాధర నెల్లూరు ఎస్సీ నియోజకవర్గంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి వెంకట శివ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 256పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలతో పాటు పోలింగ్ సామాగ్రితో కలిపి పోలీసులు బందోబస్తు మధ్య అయా పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఉన్న 6మండలాలలో ప్రతి మండలానికి ఒక ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రత్యేకించి మొబైల్ టీం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గం పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎక్కడ ఎలాంటి సమస్య ఏర్పడకుండా పోలీస్‌శాఖ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ అధికారులు కు పంపిణీ చేస్తున్న సామాగ్రిని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ కైలాస్ వాంకేడ్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆర్వో వద్ద వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి, డ్వామా అడిషనల్ పీడీ గంగాభవాని, గంగాధరనెల్లూరు సీఐ శంకర్, డీటీ తులసిరామ్, ఎన్నికల డీటీ విజయకృష్ణ, ఎఎస్ వో ఆనంద మోహన్, మండలం సర్వేయర్ గణేష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ఘనంగా భాష్యకారుల సాత్తుమొర

ప్రజాశక్తి-తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం భాష్యకార్ల సాత్తుమొర ఘనంగా జరిగింది. శ్రీరామానుజులవారు జన్మించిన వైశాఖ మాస అరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ భాష్యకార్ల వారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత నడకదారిలోని శ్రీ భాష్యకార్ల సన్నిధిలో వైభవంగా అభిషేకం చేపట్టారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారిని ఒక తిరుచ్చిపై, శ్రీభాష్యకార్లవారిని మరో తిరుచ్చిపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆ తరువాత ఆలయంలో విమాన ప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. రాత్రి 7.30 నుంచి 9.30 గంటల వరకు భాష్యకార్లవారి సన్నిధిలో సాత్తుమొర నిర్వహిస్తారు. ప్రత్యేక ఆభరణాలతో సళ్లింపు చేపడతారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

అమల్లో 144సెక్షన్..

ప్రజాశక్తి-పూతలపట్టు: ఎన్నికల నేపథ్యంలో అన్ని చోట్లా 144సెక్షన్ అమలులో ఉంది. సోమవారం జరగనున్న ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలో మొత్తం 2,20,999 మంది ఓటర్లు.. 262పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. పిఓలు-289, ఏపిఓలు 306, ఓపిఓలు, 1232, మైక్రో అబ్జర్వ్ 60మంది, సెక్టోరియల్ ఆఫీసర్స్ 36మంది, పోలీసులు, ఇతర సిబ్బంది కలిపి మొత్తం ఎన్నికల సిబ్బంది 1887, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, పోలింగ్ కేంద్రాలలో వీడియో కెమెరాలు, పోలింగ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న చిత్తూరు జిల్లా జెసి, పూతలపట్టు నియోజకవర్గ ఆర్వోగా చిన్నయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగుతున్నాయి.

